www.prajasakti.com
# ప్రజాశక్తి
ఆదివారం 27 ఆగస్టు 2023
5
అన్నమయ్య

## నాణ్యమైన వైద్యం అందించాలి : 'గడికోట'

ఆస్పత్రిని ప్రారంభిస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

**ప్రజాశక్తి - రాయచోటి టౌన్**

రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని ప్రభుత్వ చీఫ్‌విప్ గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం రాయచోటి పట్టణంలోని బ్రాహ్మణవీధిలో డాక్టర్ జయ ప్రకాష్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన జెపి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషతో కలసి అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధునాతన వసతులతో ఆసుపత్రి ఏర్పాటు కావడం అభినందనీయమన్నారు. పేదలు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో మంచి సేవలు అందించి ప్రజా మన్ననలను పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పల్లా రమేష్, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, రామాపురం వైస్ ఎంపిపి రవిశంకర్ రెడ్డి (బాబు), సతీష్, శ్రీనివాసులురెడ్డి, విశ్వనాధ పాల్గొన్నారు.

# బ్యాంకులు లక్ష్యాన్ని అధిగమించాలి

### బ్యాంకర్ల సమావేశంలో కలెక్టర్ గిరీష

క్రెడిట్ ప్లాన్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ గిరీష

**ప్రజాశక్తి - రాయచోటి**

జిల్లాలో బ్యాంకుల వారీగా ఇచ్చిన లక్ష్యాన్ని అధిగమించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ గిరీష బ్యాంక్ మేనేజర్లకు సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ అధ్యక్షతన బ్యాంకర్లతో డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ (డిసిసి), డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ (డిఎల్ఆర్‌సి) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని అందుకు సంబంధించి అర్హత పొందిన లబ్ధిదారులకు వెంటనే రుణాలు మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల వారిని ఆర్థికంగా నిలబెట్టేందుకు ప్రవేశపెట్టిన 'పిఎంఇజిపి, పిఎంఎవై, స్టాండప్ ఇండియా, జగనన్న తోడు' పథకాలకు సంబంధించి అర్హత ఉన్న వారికి యువ పారిశ్రామిక, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు లబ్ధి చేకూరేలా అవకాశం కల్పించాలని చెప్పారు. జిల్లాలో స్టాండప్ ఇండియా పథకం లక్ష్య సాధన కోసం పూర్తి స్థాయి సహకారం అందించాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. ముద్ర స్కీము ద్వారా అర్హులయిన వారందరికీ రుణాలను అందించడంలో బ్యాంకర్లు కృషి చేయాలని చెప్పారు. జిల్లాలో 50 శాతం మంది పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారని వీరికి పీఎంఈజిపి పథకంలో భాగంగా బ్యాంకులు పాడి పరిశ్రమకు రుణాలు ఇవ్వాలని బ్యాంకర్లకు సూచించారు. పాడి పరిశ్రమ అభివృద్ధికి బ్యాంకర్లు అధికారులు కృషి చేయాలన్నారు. వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధకం, చేనేత తదితర రంగాలపై దృష్టి సారించి జిల్లా ఆర్థిక ప్రగతికి దోహదపడాలన్నారు. రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని రకాల పథకాలను అర్హులయిన లబ్ధిదారులకు అందేలా బ్యాంకు అధికారులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పేదలకు ఇళ్ళు పథకంలో గృహ నిర్మాణం కోసం అదనంగా రుణాలు అవసరమైన మహిళలకు రుణ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులందరికీ గృహరుణాలు మంజూరు చేసివారి ఆర్థిక అభివృద్ధికి సహకరించాలన్నారు. 2023- 24 ఆర్థిక సంవత్సరానికి గాను పిఎంఇజిపి ద్వారా 243 యూనిట్లకు గాను189 యూనిట్లు మంజూరు చేస్తారని తెలిపారు. 2023-24 జిల్లా క్రెడిట్ ప్లాన్ పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వర రెడ్డి, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ నాగరాజ, డిఆర్‌డిఎ పీడీ సత్యనారాయణ, వివిధ బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

# రుక్సానా హత్య కేసును సిబిఐకి అప్పగించాలి

- ఎఫ్ఐఆర్‌లో మార్పులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి
- రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

**ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్**

మదనపల్లె పట్టణంలో సంచలనం సృష్టించిన రుక్సానా హత్య కేసును సిబిఐకి అప్పగించాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గొంగడి కృష్ణమూర్తి, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఎఐఎల్‌యు) జిల్లా నాయకులు కె.సోమశేఖర్, భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కన్వీనర్ ముత్యాల మోహన్, మదనపల్లె న్యాయవాదుల సంఘం కోశాధికారి జి.ఎన్.సురేష్ బాబు, ఎఐఎల్‌యు మదనపల్లె నాయకులు పి.శ్రీరాములు, మృతురాలు రుక్సానా మామ ఖాదర్‌వల్లి తదితరులు ప్రసంగించారు. ఏదైనా కేసులో ఎఫ్ఐఆర్ ఒకసారి నమోదైన తర్వాత సవరణలు చేసుకోవచ్చు కానీ ఫిర్యాదును మార్చడం చట్ట విరుద్ధమని తెలిపారు. రుక్సానా కేసులో ఒకే ఎఫ్ఐఆర్‌లో రెండు ఫిర్యాదులు, రెండు రకాల ముద్దాయిల జాబితా ఉందని వివరించారు. ఎఫ్ఐఆర్‌లో మొదట 15 మంది ముద్దాయిలను చేర్చిన పోలీసులు రాజకీయ ప్రలోభాలకు తలొగ్గి రెండవ సారి అదే క్రైం నంబర్‌తో ఎఫ్ఐఆర్ తయారుచేసి కొంతమంది పేర్లు తీసేసి, మరికొంత మందిని అదనంగా చేర్చారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకుల అనుచరులను కేసు నుండి తప్పించడం కోసమే ఒకే నంబర్ ఎఫ్ఐఆర్‌ను రెండు సార్లు తయారుచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎఫ్ఐఆర్‌ను తారుమారు చేసి, రాజకీయ ప్రలోభాలకు తలొగ్గి ముద్దాయిల పేర్లను తొలగించడం వలన కేసు నీరుగారిపోతుందనే అభద్రత పట్టణ ప్రజల్లో నెలకొన్నదన్నారు. దారుణమైన హత్యలో భాగస్వామ్యం ఉన్న నిందితులు శిక్ష నుండి తప్పించుకుంటే ప్రజలకు రక్షణ కరువవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు రుక్సానా హత్య కేసులో తమ నిజాయితీని నిరూపించుకోవాలని, సిబిఐకి ఈ కేసును సిబిఐకి అప్పగించి, నిష్పక్షపాత విచారణకు సకరించాలని డిమాండ్ చేశారు. రుక్సానా హత్య కేసును సిబిఐ విచారణ చేపట్టాలని, అందుకోసం అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులను కూడగట్టి పోరాటం చేయాలని తీర్మానం చేశారు.

మదర్ థెరిసా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

## విశ్వమాత మదర్ థెరిసా : జెవివి

**ప్రజాశక్తి- వాల్మీకిపురం**

ప్రపంచానికి సేవా భావాన్ని చాటి విశ్వమాతలా మదర్ థెరిసా పేరుగాంచారని జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు ప్రభుచరణ్ అన్నారు. శనివారం మదర్ థెరిసా జయంతిని పురస్కరించుకొని స్థానిక తరిగొండ రోడ్డులోని ఎపి మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ సేవకురాలు మదర్ థెరిసాను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విదేశీయురాలైన మదర్ థెరీసా 45 సంవత్సరాల పాటుగా మిషనరీస్ అఫ్ ఛారిటీని భారతదేశం, ఇతర దేశాలలో వ్యాపించేలా మార్గదర్శకత్వం వహిస్తూ పేదలకు, రోగులకు, అనాధలకు, మరణశయ్యపై ఉన్నవారికి మదర్ థెరిసా పరిచర్యలు చేశారన్నారు. మదర్ సేవలకు నోబెల్ బహుమతి, భారతదేశ అత్యున్నత పురస్కారమైన భారత రత్నను పొందారని ఆమె సేవలను కొనియాడారు. 123 దేశాలల్లో 610 సంఘాలను కలిగి ఎయిడ్స్, కుష్టి వ్యాధి, క్షయ వ్యాధి గ్రస్తులకు ఆహార కేంద్రాలను, అనాథ శరణాలయాలను, పాఠశాలలను స్థాపించారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయప్రకాష్, జిలాని, షఫి, విద్యార్థులు పాల్గొన్నారు.

## యువతకు ఉచిత శిక్షణ

**కడప అర్బన్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో డిడియుజికెవై పథకం ద్వారా సీడప్ సౌజన్యంతో ఉన్నతి స్కీంలో భాగంగా ఉపాధి హామీ పథకంలో వంద దినాలు పూర్తయిన కుటుంబాలలోని నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ రీజినల్ కో-ఆర్డినేటర్ ఎన్. సుబ్బిరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగు నెలల కాలవ్యవధిలో ఉచితంగా కంప్యూటర్ హార్డ్‌వేర్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్, జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ కోర్సులలో శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అదనంగా బేసిక్ కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్పిస్తారన్నారు. శిక్షణ సమయంలో ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తామని తెలిపారు. శిక్షణ అనంతరం కేంద్ర ప్రభుత్వంతో గుర్తించబడిన సర్టిఫికెట్, అర్హతను బట్టి ప్రయివేట్ సంస్థలో మంచి జీతంతో ఉద్యోగావకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు.

## డాక్టర్ వైఎస్ఆర్ ఎఎఫ్ఎయు పరీక్షా ఫలితాలు విడుదల

**కడప అర్బన్ :** నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్‌లోని ఆర్కిటెక్చర్ విభాగం సంబంధించిన 2,4,6వ సెమిస్టర్, రెగ్యులర్ పరీక్షా ఫలితాలను విశ్వవిద్యాలయ విసి ఆచార్య బి.ఆంజనేయ ప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య ఇ.సీ.సురేంద్రనాథ్ రెడ్డి విడుదల చేశారు. శనివారం విశ్వవిద్యాలయంలో పరీక్ష విభాగంతో కలిసి ఫలితాలను స్క్రీన్ పై విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండవ సెమిస్టర్ లో 93 శాతం, నాలుగవ సెమిస్టర్‌లో 83 శాతం మంది ఉత్తీర్ణులైనట్టు తెలిపారు. పరీక్ష ఫలితాలను కళాశాలల వెబ్ సైట్‌లో పొందుపరిచామన్నారు. అతి తక్కువ సమయంలోనే పరీక్ష ఫలితాలను విడుదల చేసేందుకు కృషి చేసిన పరీక్ష విభాగంను వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ అభినందించారు. కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ రాజేష్ కుమార్ రెడ్డి, అదనపు పరీక్షా నియంత్రణ అధికారి డాక్టర్ సుప్రియ, పరీక్షల నియంత్రణ సహాయ అధికారి ఉదయ ప్రకాష్ రెడ్డి, ప్రవళిక పాల్గొన్నారు.

## 'భూమన'ను కలిసిన గంగిరెడ్డి

**ప్రజాశక్తి - రాజంపేట అర్బన్**

టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిని అన్నమాచార్య విద్యా సంస్థల అధినేత డాక్టర్ చొప్పా గంగిరెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలియజేశారు. గతంలో కరుణాకర్‌రెడ్డి ఛైర్మన్‌గా ఉన్నప్పుడు 108 అడుగుల అన్నమయ్య విగ్రహం ఏర్పాటు, థీమ్ పార్క్ నిర్మాణానికి చేసిన కృషిని ప్రశంసిస్తూ తాళ్లపాక గ్రామానికి పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు. తాళ్లపాకలో అన్నమయ్య మ్యూజియం, లైబ్రరీ, భక్తులకు విశ్రాంతి భవనాలు నిర్మించాలని సూచించారు. తాళ్లపాక క్రాస్ రోడ్డు దగ్గర నుంచి తాళ్లపాకలోని అన్నమయ్య దేవాలయం వరకు రోడ్డును ఆధునికీకరించి ప్రతి 50 మీటర్లకు ఒక పురాణ, ఆధ్యాత్మిక పురుషుల శిలా విగ్రహాలను హైదరాబాదు ట్యాంక్ బండ తరహాలో ఏర్పాటు చేసి తాళ్లపాకను అన్ని విధాలుగా అభివృధి చేయాలని కోరారు. అన్నమయ్య జయంతి, వర్ధంతి కార్యక్రమాలను, శ్రీనివాస కళ్యాణం ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని కోరారు. వెంటనే స్పందించి భూమన కరుణాకర్‌రెడ్డి త్వరలో తాళ్లపాకను సందర్శిస్తామని తెలియజేశారని పేర్కొన్నారు.

కరుణాకర్‌రెడ్డికి పుష్పగుచ్చం అందజేస్తున్న గంగిరెడ్డి

# టిడిపిలో చేరిన వైసిపి నేత పోలి సుబ్బారెడ్డి

టిడిపిలోకి సుబ్బారెడ్డిని ఆహ్వానిస్తున్న చంద్రబాబునాయుడు

**ప్రజాశక్తి-రాజంపేట అర్బన్**

రాజంపేట మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్, వైసిపి నాయకులు పోలి సుబ్బారెడ్డి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. శనివారం విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. చిన్నిల్లుగారిపల్లెకు చెందిన సుబ్బారెడ్డి రాజంపేట వైసిపిలో ముఖ్యమైన నేతగా ఉంటూ పోలి తదితర గ్రామాల రాజకీయాలపై ప్రభావం చూపే వ్యక్తిగా ఉన్నారు. అలాంటి కీలకమైన నాయకుడు వైసిపిలో అసంతృప్తి కారణంగా ఇటీవల టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును కలవడంతో నియోజకవర్గంలో పెద్ద కలవరం రేగింది. వైసిపి పెద్దలు సుబ్బారెడ్డికి బుజ్జగింపులు కార్యక్రమాలు చేపట్టారు. మంతనాలు, బుజ్జగింపులు సరిపడని నేపథ్యంలో రెండు రోజులు కిందట వైసిపి అధిష్టానం క్రమశిక్షణ చర్యల కారణంగా రాజంపేట మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్‌గా ఉన్న పోలి సుబ్బారెడ్డి తల్లి రామసుబ్బమ్మతో పాటు సుబ్బారెడ్డిని కూడా సస్పెండ్ చేయడం జిల్లాలోనే పెద్ద చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో సుబ్బారెడ్డి శుక్రవారం టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగల్రాయుడుతో సమావేశమై మంతనాలు జరిపి విజయవాడలో చంద్రబాబు నాయుడు సమక్షంలో శనివారం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ విషయం నియోజకవర్గంలోనే కాక జిల్లా వ్యాప్తంగా రాజకీయ వర్గాలలో పెద్ద చర్చనీయాంశమైంది. ఆయనతో పాటు ప్రస్తుత జనసేన నాయకులు పత్తిపాటి కుసుమకుమారి తిరిగి టిడిపిలో చేరి కండువా కప్పుకున్నారు. సుబ్బారెడ్డి టిడిపి కండువా కప్పుకున్న కార్యక్రమంలో టిడిపి ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసులరెడ్డి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగల్రాయుడు, రైల్వేకోడూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కస్తూరి విశ్వనాధనాయుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు బి.హరిప్రసాద్, డాక్టర్ సుధాకర్, రాజంపేట నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# 15లోగా భవన నిర్మాణాలు పూర్తి చేయాలి : కలెక్టర్

**ప్రజాశక్తి - రాయచోటి**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలను సెప్టెంబర్ 15 లోపల పూర్తి చేయాలని కలెక్టర్ గిరీష సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో పంచాయతీరాజ్ శాఖ ఇఇలు, డిఇలు, ఎఇలతో గ్రామ సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణాల పురోగతిపై కలెక్టర్ గిరీష పిఎస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలపై అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. అధికారులు అందరూ ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ సచివాలయాలు, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లు, రైతు భరోసా కేంద్రాల నిర్మాణంలో నిర్లక్ష్యం చూపకుండా అత్యంత ప్రమాణాలతో రూపుదిద్దు కొనేటట్లుచూడాలన్నారు. భవన నిర్మాణాలకు సంబంధించి రోజురోజుకూ పురోగతి కనిపించేలా అధికారులు క్షేత్రస్థాయిలో నిర్మాణ పనులను పరిశీలించాలన్నారు. జరిగిన పనులకు బిల్లులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడూ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు వివిధ సేవలు అందిస్తుందని ప్రయివేట్ భవనాలలో ఉండే గ్రామ సచివాలయాలను ప్రభుత్వ భవనాలలోకి మార్చేందుకు సచివాలయ భవన నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలన్నారు. రైతులకు కావాల్సిన విత్తనాలు ఎరువులు, పురుగు మందులు రైతు భరోసా కేంద్రాల ద్వారా అందజేస్తారని తెలిపారు. అధికారులు ఆర్‌బికెల భవన నిర్మాణాలలో నిర్లక్ష్యం చేయరాదన్నారు. గ్రామాలలో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ లు ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న ఈ భవన నిర్మాణాలకు ఎటువంటి సమస్య లేకుండా నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేసేందుకు ఇంజినీరింగ్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో గ్రామ సచివాలయాలు 366 కు గాను 227 పూర్తి చేశారని చెప్పారు. ఇంకా 139 భవనాలు పూర్తి చేయాల్సి ఉందన్నారు. రైతు భరోసా కేంద్రాలు 319కి గాను 179 పూర్తి చేశారని, ఇంకా 146 భవనాలు పూర్తి చేయాల్సి ఉందన్నారు. వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ లు 212 కు గాను 97 భవనాలు పూర్తి చేశారని, ఇంకా 115 భవనాలు పూర్తి చేయాల్సి ఉందన్నారు. వీటన్నింటినీ సెప్టెంబర్ 15వ తేదీ లోపల పూర్తి చేయాలని కలెక్టర్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎస్ఇ దయాకర్ రెడ్డి, మదనపల్లె ఇఇ చంద్రశేఖర్ రెడ్డి, రాజంపేట ఇఇ రామచంద్ర, పంచాయతీ రాజ్ డిఇలు, ఎఇలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్నకలెక్టర్ గిరీష

టీకా కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న డిఎంహెచ్‌ఒ డాక్టర్ కొండయ్య

## రోగుల వివరాలు ఆన్‌లైన్‌లో పెట్టండి : డిఎంహెచ్‌ఒ

**ప్రజాశక్తి-పీలేరు**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొండయ్య పీలేరులో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. శనివారం పీలేరు మండలం, కావలిపల్లిలో జరిగిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని, వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాలను డిఎంహెచ్‌ఒ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమానికి హాజరైన రోగుల వివరాలను సంబంధిత డిఇఒలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. నిర్దేశిత మందులను ప్రోటోకాల్ ప్రకారం అందుబాటులో ఉంచుకోవాలని, ఒపి సేవలు పూర్తయ్యాక, మధ్యాహ్నం సిబ్బంది అదే గ్రామంలో మందులతో మంచానికి పరిమితమైన రోగులు, హైరిస్క్ గర్భిణుల ఇళ్లను సందర్శించి చికిత్స అందించాలని సూచించారు. అనంతరం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమ రికార్డులు, రిపోర్టులను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని కూడా తనిఖీ చేశారు. సమస్యాత్మక గర్భిణుల సేవలను పరిశీలించి, హైరిస్క్ తల్లి నుండి ఆరోగ్యవంతమైన తల్లీ, బిడ్డను ఆశిస్తూ మెరుగైన సేవల్లో భాగంగా తల్లిబిడ్డ సేవాల్ని ఇంటి నుండి ఆసుపత్రికి అక్కడ నుండి ఇంటికి సుఖ ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించిన విషయం ప్రతి లబ్ధిదారులు గుర్తించాలని గర్భిణులకు ఆరోగ్య సిబ్బందికి డాక్టర్ కొండయ్య వివరించారు. కార్యక్రమంలో తలపుల పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్ నాయక్, సిహెచ్‌ఒలు నారాయణ, అయేష, పర్యవేక్షకులు కుసుమ, ఎ.భార్గవి, ఆశ కార్యకర్తలు, 104 సిబ్బంది పాల్గొన్నారు.

## సత్వర న్యాయం కోసం శాశ్వత లోక్ అదాలత్ : జడ్జి

**కడప:** పర్మినెంట్ లోక్ అదాలత్ (పిఎల్ఎ) ద్వారా ఫిర్యాదుదారులు ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా సత్వర న్యాయ పరిష్కారం అవుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ జి.గీతా పేర్కొన్నారు. శనివారం స్థానిక జిల్లా జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయ సేవాసదన్ భవనంలో 'శాశ్వత లోక్ అదాలత్' ఆధ్వర్యంలో పర్మినెంట్ లోక్ అదాలత్ ఛైర్మన్ స్వర్ణ ప్రసాద్ అధ్యక్షతన ప్రజా ప్రాయోజిత సేవా రంగాల్లో న్యాయ సేవలపై ప్రభుత్వ శాఖల అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాశ్వతలోక్ అదాలత్ అనేది ఇద్దరు వ్యక్తుల మధ్య వివాదం కల్గిన వారికి ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా సత్వర న్యాయం పరిష్కరిస్తుందని చెప్పారు. జిల్లా కోర్టు ఆవరణంలో ఉన్న ఈ వ్యవస్థ రాష్ట్ర హైకోర్టు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక చట్టానికిలోబడి రాష్ట్ర ప్రభుత్వంచే ఏర్పాటైందని తెలిపారు. ఈ పర్మినెంట్ లోక్ అదాలత్ అందించే తీర్పు సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుతో సమానమన్నారు. పర్మినెంట్ లోక్ అదాలత్ ఛైర్మన్ స్వర్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఈ తీర్పుకు ఎలాంటి అప్పీలు లేదని, దీని ద్వారా 10 రకాలైన ప్రజా ప్రయోజిత సేవా రంగాలకు సంబంధించిన సేవలలో త్వరితగతిన న్యాయ పరిష్కారం పొందవచ్చున్నారు.

### ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీ అయ్యేలా కృషి చేయాలి

జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీ అయ్యేవిధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఛైర్మన్ జి. గీత, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం ప్రదీప్ కుమార్ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 9న నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా శనివారం జిల్లా కోర్టులో ముందస్తు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ న్యాయసేవాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నిరసన తెలుపుతున్న గ్రామ సేవకులు, సిఐటియు నాయకులు

## గ్రామ సేవకుల అరెస్టు దుర్మార్గం : సిఐటియు

**ప్రజాశక్తి - రాయచోటి టౌన్**

గ్రామ సేవకుల అరెస్టు దుర్మార్గమని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు పేర్కొన్నారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నల్లరాళ్ల మీద కూర్చొని నల్లరిబ్బన్లు ధరించి గ్రామ సేవకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా జగన్మోహన్‌రెడ్డి గ్రామ సేవకులను రెగ్యులర్ చేస్తానని, వేతనాలు పెంచుతామని, పిఆర్‌సి అమలు చేస్తామని అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చి తరువాత వారిని విస్మరించడం, పైగా డిఎను సైతం వెనక్కులాక్కున్నాడని వాపోయారు. డిఎ రూ. 300 నుంచి రూ. 600 వరకు పెంచాలన్నారు. విఆర్ఎ వ్యవస్థను రద్దు చేయాలనే ఆలోచనను విరమించుకుని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గ్రామ సేవకులు చలో విజయవాడ వెళ్తుంటే బస్టాండ్, రైల్వే స్టేషన్లలో అరెస్టు చేయడం సరైందని కాదని పేర్కొన్నారు. హామీలు అమలు చేయకపోతే నిరసన, ధర్నా చేసే హక్కు రాజ్యాంగం కల్పించిందన్నారు. గ్రామ సేవకుల సంఘం జిల్లా కో - కన్వీనర్ జి. భోగేశ్వరయ్య మాట్లాడుతూ నామినీలను విఆర్ఎలుగా అర్హులైన వారికి ఉద్యోగోన్నతలు, గుర్తింపు కార్డులివ్వాలని డిమాండ్ చేశారు. విఆర్ఎ వ్యవస్థను లేకూండా చేయాలనే ఆలోచనలో ప్రఘుభుత్వం ఉందని, వచ్చే ఎన్నికల్లో గ్రామసేవకులే బుద్ధి చెబుతారని చెప్పారు. రీ సర్వేలో పాల్గొంటున్న విఆర్ఎకు డిఎ, టిఎలతోపాటు ప్రత్యేక అలెవన్సు ఇవ్వాలన్నారు. వేసవిలో తీవ్ర ఎండలకు రీ సర్వేలో పాల్గొని గుండెపోటుతో చనిపోయిన గ్రామ సేవకుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలన్నారు. కనీసవేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. వారికి ప్రత్యేక అలవెన్స్ రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. గుర్తింపు కార్డులతో పాటు సంక్షేమ పథకాలు అమలుచేయాలని ప్రతి ఒక గ్రామ సేవకునికి 2 ఎకరాల భూమి, 2 సెంట్ల స్థలం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సేవకులు నరసింహులు, రామ్‌మోహన్, నాగేందర్, శ్రీను వాసులు పాల్గొన్నారు.

## ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే లక్ష్యం

**- మెగా జాబ్ మేళాలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి**

**ప్రజాశక్తి-పీలేరు**

రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు మంచి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. శనివారం పీలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి, శిక్షణాసంస్థ నిర్వహించిన మెగా జాబ్ మేళా ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను సంపూర్ణంగా నిర్మూలించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. పలు కంపెనీల ద్వారా అర్హులైన యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు పంపించడం కోసం అన్ని నియోజకవర్గాల్లోనూ ఇలాంటి మెగా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పీలేరులో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 25 కంపెనీలు వచ్చాయని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని యువతీ, యువకులు సద్వినియోగం చేసుకుని, ఉద్యోగాలు పొంది కుటుంబ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. పీలేరులో జరిగిన మెగా జాబ్ మేళాలో 1323 మంది యువతీ, యువకులు పాల్గొనగా వారిలో 394 మంది యువతీ, యువకులు ఎంపికయ్యారని ఎంపిడిఒ డాక్టర్ మురళీమోహన్‌రెడ్డి తెలిపారు. ఉద్యోగాల కోసం ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ ఖాన్, పీలేరు మాజీ ఎమ్మెల్యే జివి శ్రీనాథ్‌రెడ్డి, జివి రాకేష్ రెడ్డి, సర్పంచ్ డాక్టర్ షేక్ హబీబ్ బాషా, వైసిపి రాష్ట్ర నాయకులు ఆగా మొహిద్దీన్, హుమయూన్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ నాగరాజమ్మ, జిల్లా మహిళా అధ్యక్షురాలు మహిత ఆనంద్, వైస్ ఎంపిపిలు హరిత వెంకటరమణ ఎన్.వి.చలపతి, సింగల్ విండో అధ్యక్షులు నారాయణరెడ్డి, మండల కన్వీనర్ దండు జగన్మోహన్‌రెడ్డి తదితర నాయకులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు పొందిన యువతతో ఎమ్మెల్యే, అధికారులు


పల్లెబాట కార్యక్రమంలో ఎంపిపి లక్ష్మీనరసమ్మ, వైసిపి నాయకులు

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే పల్లెబాట

**ప్రజాశక్తి-బి.కొత్తకోట**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పల్లెబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బి.కొత్తకోట ఎంపిపి లక్ష్మీనరసమ్మ శనివారం బి.కొత్తకోట మండలంలోని వేమిలేటికోట పంచాయతీలో పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 7 గంటలకు కొత్తపల్లి నుంచి ప్రారంభమై బావగారుపల్లి, అచ్చమ్మకోట, ఓబుల్‌రెడ్డిగారిపల్లి, వేమిలేటికోట, బండిమీదపల్లె మీదుగా పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ పల్లెబాట కార్యక్రమంలో జడ్‌పిటిసి రామచంద్రయాదవ్, సర్పంచ్ రవికుమార్‌రెడ్డి, ఎంఇఒలు రెడ్డిశేఖర్, భువనేశ్వర్‌ఆచారి, కో-ఆప్షన్ మెంబర్ నాసర్, ఎమ్మెల్యే కార్యదర్శి మస్తాన్, వైసిపి జిల్లా ప్రచారకార్యదర్శి అయూబ్‌బాషా, మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు గృహసారథులు, సచివాలయం కన్వీనర్లు, వాలంటీర్లు, ప్రజలు హాజరయ్యారు.

కలెక్టర్‌కు పుష్పగుచ్చం అందిస్తున్న కమిషనర్ మనోహర్

## కలెక్టర్‌ను కలిసిన మున్సిపల్ కమిషనర్

**ప్రజాశక్తి-బి.కొత్తకోట**

నగర పంచాయతీ నూతన కమిషనర్‌గా మనోహర్ బాధ్యతలు చేపట్టిన సంగతి విధితమే. శనివారం కలెక్టర్ గిరీషను కలెక్టరేటులో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించినట్లు నగర పంచాయతీ అకౌంట్స్ ఆఫీసర్ రామాదేవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రోటోకాల్ ప్రకారం నూతన కమిషనర్ కలెక్టర్‌ను కలిశారని చెప్పారు. నూతన కమిషనర్ సహకారంతో నగర పంచాయతీ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం తోపాటు, నగర పంచాయతీని అన్నివిధాల అభివృద్ధి చేస్తామన్నారు.

## వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసులురెడ్డి

**ప్రజాశక్తి-నిమ్మనపల్లి**

శ్రీనివాసులరెడ్డి

వైసిపి జిల్లా నూతన ప్రధాన కార్యదర్శిగా కొమ్మేపల్లి శ్రీనివాసులు రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాల వారీగా పార్టీ కమిటీ లను జిల్లా అధ్యక్షుల ఆధ్వర్యంలో నియమిస్తున్నట్లు తెలిపారు. వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి జిల్లాస్థాయిలో సమర్థులైన వారిని గుర్తించి జాబితాను కేంద్ర కార్యాలయంకు పంపించగా, ఆమేరకు కేంద్ర కార్యాలయంలో పార్టీ అధిష్టానం నూతన కమిటీని ప్రకటించడం జరిగింద న్నారు. నూతన కమిటీలో ప్రధాన కార్యదర్శి గా నిమ్మనపల్లి నుంచి తనను ఎంపిక చేయడం సంతోషంగా ఉందన్నారు. తన ఎంపికకు సహకరించిన పార్టీ అధిష్టానానికి, ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నవాజ్‌బాషా, గడికోట శ్రీకాంత్ రెడ్డి లకు, బిఎస్ఎన్ఎల్ అడ్వైజరీ కమిటీ మెంబర్ హర్షవర్ధన్ రెడ్డి లకు కృత జ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. స్థానిక వైసిపి నాయకులు రెడ్డి భాస్కర, రామారావులు శ్రీనివాసులరెడికి అభినం దనలు తెలిపారు.

## జిఒ 117ను రద్దు చేయాలి

**ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి**

జిఒ 117 వెంటనే రద్దు చేయాలని ఎపియుఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద నర్సింహులు పేర్కొన్నారు. శనివారం లక్కిరెడ్డిపల్లె మండల కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహులు మాట్లాడుతూ పునర్విభజన సంబంధించి గతంలో ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వు 117 , 128 లను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ఉత్తర్వులు ఆధారంగా పని సర్దు బాటు చేయడం తగదని ఇప్పటికే ఉపాధ్యాయులు వారానికి 40 పీరియడ్లు బోధిస్తూ ఇబ్బంది పడుతు న్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా మీడియా ఇన్‌ఛార్జి కె.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.నరసింహులు ఆపస్ నాయకులు సుబ్బారెడ్డి, సాయిచరణ్‌యాదవ్, రవిశంకర్, టేకూరి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు నాగులయ్య, కోశాధికారి మల్లయ్య పాల్గొన్నారు.

## మాజీ సిఎం కిరణ్‌కుమార్‌రెడ్డికి ఘన స్వాగతం

**కలికిరి :** సమైక్యాంధ్ర మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డికి కలికిరి ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ వద్ద స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు. మూడు రోజుల పర్యటన నిమిత్తం హైదరాబాద్ నుంచి బెంగళూరు మీదుగా కలికిరి చేరుకున్నారు. కార్యక్రమంలో నాయకులు ఎల్లంపల్లి ప్రశాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి, పుత్తూరు శ్రీకాంత్, నల్లారి ఆనందరెడ్డి, రెడ్డప్పరెడ్డి, కిరణ్ కుమార్‌రెడ్డి, అనుచరులు రవిరెడ్డి, సైపుల్లా పాల్గొన్నారు.

మాజీ సిఎం కిరణ్‌కుమార్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న నాయకులు

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE,CHITTOOR**
**G.W.O.P.No. 258 of 2023**

Between:
1.Jakkala Geethika
minor rep., by the 2nd Petitioner
2.Pasupuleti Parvathamma ..Petitioners
And:
NIL ...Respondents

**GENERAL NOTICE**

Please take notice that the minor 1st Petitioner Jakkala Geethika, D/o Late Jakkala Murali Krishna and Late Jakkala Aswini,aged about 14 years, Hindu, student,residing at Door No.9-294,Valmiki Veedhi, Madanapalle Town,Annamaial District, minor rep.,by the 2nd Petitioner who is the maternal grandmother of Jakkala Geethika. The petitioners have filed the petition seeking for permission to appoint the 2nd Petitioner as the guardian for the minor 1st petitioner Jakkala Geethika of the person and to maintain the movables mentioned in the schedule hereunder for the welfare and education of Minor 1st petitioner i.e to operate S.B Account on behalf of the minor 1st petitioner. If any person has objection to appoint the 2nd petitioner as guardian for the minor 1st petitioner, the may appear and raise their objections before the Hon'ble court on **27.09.2023 at 10.30 a.m**

**SCHEDULE**

Saving Bank A/c No.500370322303 in Saptagiri Grameena Bank,Angallu Bank in the name of Jakkala Aswani, W/o Murali krishna ,Madanapalle, and there is outstanding balance of Rs.5,00,000-00 as on 21-12-2020 to the credit of the said account and the future intereset thereon.

**Sd/-MOHAMMAD MUSTAFA**
**B.NAGA KUMAR**
**Advocates,Chittoor, Cell: 9885845706**

# తాగునీటి సమస్యపై దృష్టి సారించండి : ఎంపిపి

**ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి**

తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో గ్రామాల్లో తాగునీటి సమస్యపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి అధికారులకు సూచించారు. శనివారం స్థానిక ఎంపిడిఒ సభాభవనంలో నిర్వహించిన మండల సాధారణ సర్వసభ్య సమావేశానికి సుదర్శన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శాఖల వారీగా మండలస్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. మండలంలోని ఎర్రగుడి, మద్దిరేవుల, కురునూతల గ్రామాలలో తాగునీటితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయా గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచులు ఎంపిపి దృష్టికి తీసుకువచ్చామన్నారు. తక్షణమే ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ట్రాక్టర్ రవాణా ద్వారా తాగునీటిని అందజేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. జెజెఎం ద్వారా నిధులు ఉన్న గ్రామాలలో తక్షణమే బోర్లు వేయించి పైపుల ద్వారా తాగునీటిని అందించాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలో కూలీలకు పనులు కల్పించా లన్నారు. విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ పాఠశాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా ఉపాధ్యాయులకు తెలపాలని సభ్యులు కోరారు. గ్రామాలలో రైతులు వేసుకున్న బోర్లకు విద్యుత్ కనెక్షన్లను అందజేసేల ఎప్పటికప్పుడు అంచనాలు తయారు చేసి మంజూరయ్యేలా చూడాలని సభ దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి చొరవతో ప్రతి రైతుకు వ్యవసాయ బోరుబావుల కనెక్షన్లకు, ట్రాన్స్‌ఫార్మర్లు,మెటీరియల్ అందేలా చూస్తామని ఎంపిపి హామీ నిచ్చారు. గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలలో ఉలవలు అందుబాటులో ఉన్నాయని 20 శాతం సబ్సిడీతో రైతులకు ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. ఈ అవకాశాన్ని అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి రమేష్ బాబు తెలిపారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు అందుబాటులో ఉన్నాయని ఎవరైనా మొక్కలు నాటుకో వాలనుకుంటే రైతులకు ఉచితంగా ఇస్తామని సద్వినియోగం చేసుకో వాలన్నారు. నాటు సారా, అక్రమ మద్యం రవాణాపై ప్రత్యేక దృష్టి సారించా మని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఎక్సైజ్ ఎస్ఐ తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఉదయశంకర్‌రాజు, ఎంపిడిఒ వెంకటర మణారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు, మండల ఉపాధ్యక్షురాలు నాగలక్ష్మి,ఎంపీటీసీలు దస్తగిరి, లక్ష్మీనారాయణ, రామసుబ్బమ్మ, కోదండ శ్రీలత, ఉదయగిరి ఎల్లమ్మ, మోటుపల్లి రాధా, సర్పంచులు వెంకటనారాయణ రెడ్డి, వెంకటరమణ సిబ్బంది పాల్గొన్నారు. **తంబళ్లపల్లి :** మండల స్థాయి అధికారులందరూ మండల అభివృద్ధి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై దృష్టి సాధించాలని ఎంపిపి అనసూయమ్మ కోరారు. ఎంపిడిఒ కార్యాలయంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటివరకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చిందన్నారు . ఇందులో ప్రధాన పాత్ర అధికారులదే అన్నారు. సంక్షేమ అభివృద్ధి రెండు కళ్ళుగా ప్రభుత్వం పాలన సాధిస్తుందన్నారు. సమావేశంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు చిన్‌రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యుడు జమాల్‌బాషా, వైస్ ఎంపిపి కరీం, సింగల్ విండో చైర్మన్ భార్గవరెడ్డి, తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఒ సురేంద్రనాథ్, ఎఒ రమణకుమార్, ఆర్‌వికె చైర్మన్ రెడ్డి మల్ రెడ్డి, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి

# ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

**ప్రజాశక్తి-నిమనపల్లి**

గ్రామీణ ప్రాంతాలలోని ప్రజల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టిని సారిస్తున్నట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి.రమేష్ బాబు తెలిపారు. శనివారం రాచివేటివారిపల్లి గ్రామంలోని ఎగువమాచిరెడ్డిగారిపల్లిలో 104 వాహనం ద్వారా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించటానికి స్థానిక వైద్య బృందం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నాదని అన్నారు. 104 వాహనం ద్వారా క్షేత్రస్థాయిలో రోగులను పరీక్షించి వారికి వైద్యం అందించి, మందులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు బిపి, షుగర్ వంటి పరీక్షలను నిర్వహించి మందులను పంపిణీ చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పిఒలు, ఎఎన్ఎంలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

రోగులను పరీక్షిస్తున్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్‌బాబు

## బాల్యవివాహాలపై సమాచారమివ్వాలి

**నిమ్మనపల్లి :** బాల్యవివాహాలపై సమాచారం అందించాలని సిడిపిఒ సుజాత, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి.రమేష్‌బాబు తెలిపారు. రాచవేటివారిపల్లి గ్రామంలోని దిగువమాచిరెడ్డిగారిపల్లెలో నిమ్మనపల్లి అంగనవాడీ కార్యకర్తలకు సెక్టార్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగనవాడీ కార్యకర్తలు గర్భిణులు, బాలింతలకు, చిన్నపిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా అందించాలని తెలిపారు. గర్భిణులు, బాలింతల వివరాలను వెంటనే ఆన్‌లైన్ చేయడం వలన, వారికి ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని, వైద్య పరీక్షలను సకాలంలో అందించవచ్చని తెలిపారు. వారిలో రక్తహీనతను తగ్గించవచ్చన్నారు. బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని, గ్రామాలలో జరిగే బాల్యవివాహాలపై వెంటనే సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ భానులక్ష్మీదేవి, అంగన్వాడీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

జగనన్న కాలనీని తనిఖీ చేస్తున్న డ్వామా పీడీ మద్దిలేటి

## జగనన్న కాలనీలో వసతులపై తనిఖీ

**ప్రజాశక్తి-కలికిరి**

స్థానిక మండల కేంద్రంలోని మదనపల్లి రోడ్డులోని సిఎల్ఆర్‌సి దగ్గరలోని జగనన్న కాలనీలో కలెక్టర్ ఆదేశాల మేరకు డ్వామా పీడీ మద్దిలేటి, హౌసింగ్ ఇఇ అధికారులు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు ఆర్‌డబ్ల్యూఎస్ డిఇ వేణుగోపాల్‌రెడ్డి, ఎంపిడిఒ గంగయ్యయాదవ్, తహశీల్దార్ భాగ్యలత కలసి గతంలో కలెక్టర్ పర్యటనలో భాగంగా ఉన్నటువంటి వసతులపై సమీక్ష సమావేశం జరిపి వసతులపై తనిఖీ చేసినట్లు తెలిపారు. గతంలో ప్రభుత్వ స్థలంలో నిర్మించిన భవనాలను కూల్చివేశారా లేదా అనే విషయాలపై తనిఖీ చేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రెడ్డివారి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఇఒ ఉదయకుమార్, విద్యుత్‌శాఖ ఎఇ ముజ్బీర్ రెహమాన్, ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**ప్రజాశక్తి - సింహాద్రిపురం**

విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని మం డల ప్రత్యేక అధికారి నాగలింగేశ్వరచారి సూచించారు. సింహాద్రిపురం జిల్లా పరిషత్ పాఠశాలలో శని వారం మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరి సరాలు శుభ్రతగల ప్రదే శంలో రుచికరమైన భోజ నం పెట్టాలన్నారు. కార్య క్రమంలో ఎంపిడిఒ కృష్ణ మూర్తి, విద్యాశాఖ అధి కారులు పాల్గొన్నారు.

## మందుల దుకాణంలో అగ్నిప్రమాదం

**ప్రజాశక్తి- చాపాడు**

చాపాడు నాలగు రోడ్ల కూడలిలో ఉన్న శ్రీనివాస మెడికల్ స్టోర్‌లో శనివారం ఉదయం అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో మందులు, ఫ్రిడ్జ్ పూర్తిగా కాలిపోయాయి. స్థానికులు గుర్తించి అగ్ని మాపక సిబ్బందికి సమా చారమిచ్చారు. వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనాస్థలానికి చేరు కుని మంటలను అదుపు లోకి తెచ్చారు. దుకాణంలోని ఫ్రిడ్జ్ వద్ద పొగలు వచ్చి ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక అంచనా వేశారు. మందులు, ఫ్రిడ్జ్, ల్యాప్‌టాప్, పర్నీచర్ కాలిపోవడంతో దాదాపు రూ. 4లక్షలు నష్టం జరిగిందని బాధితుడు శ్రీనివాసులరెడ్డి తెలిపారు.

**మహారాజ రాజశ్రీ మోటర్ వెహికల్స్ యాక్సిడెంట్ క్లైమ్స్ ట్రిబ్యునల్ CUM V అడిషనల్ డిస్ట్రిక్ జడ్జి కోర్టు, రాయచోటి**
**MVOP No.70/2019**

కుంచపు భాస్కర్ S/o చిన్న గంగయ్య వయసు 48 సం॥ గుంటి మడుగు గ్రామం రాయచోటి మండలం ప్రస్తుతం సందీప్ స్కూల్ దగ్గర కె.రామాపురం రాయచోటి మండలం అన్నమయ్య జిల్లా.
...క్లైమెట్స్/పిటిషనరు

Vs

కే.చెన్న కృష్ణయ్య S/o సీతన్న వయస్సు 47సం॥ హిందూ డ్రైవర్ R/o ఎగువ బసి నాయుడు గారి పల్లె గ్రామము (పోస్ట్) రాజంపేట మండలం అన్నమయ్య జిల్లా.

**నోటీసు**

పై కేసులోని పిటిషనరు నాలుగవ రెస్పాండెంట్ అయినా మీ మీద క్లెయిమ్ పిటిషన్ దాఖలు చేసి యున్నాడు పై కేసు నందు నాలుగువ రెస్పాండెంట్ అయిన మీకు మీరు 05-09-2023వ తేదీన ఉదయం 10:30 గంటలకు పైకోర్టులో స్వయంగా గాని లాయర్ ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో మనవి చేసుకునకొనవలెను. లేనిచో మీ పరోక్షమును తీర్మానించబడును.

**కే. ఈశ్వరయ్య, ఎం.కాం.,బి.ఎల్.,**
**అడ్వకేట్, క్లైమెట్ తరపున న్యాయవాది,**
**రాయచోటి,**
**అన్నమయ్య జిల్లా.**

**మహారాజ శ్రీ నందలూరు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో**
**I.A.No :679/2022 in O.S.No.97/2018**

షేక్ అత్తరున్నీషా బేగం భర్త లేట్ షేక్ మగ్బుల్‌బాషా డోర్ నెంబర్. 4/194, బస్టాండ్ దగ్గర, నందలూరు.
...పిటిషనర్/వాది

**వర్సెస్**

1. షేక్ చాన్ బాషా తండ్రి లేట్ షేక్ మహబూబ్ సాహెబ్, బిసి బాయ్స్ హోస్టల్ ఎదురుగ, పేటగడ్డ వీధి, నందలూరు,
2. షేక్ అమీర్ బాషా, తండ్రి లేట్ మహబూబ్ సాహెబ్ డోర్ నెంబర్ 4/184-1, నీలిపల్లి రోడ్., నందలూరు పోస్ట్.
3. షేక్ గౌస్ బాషా, తండ్రి లేట్ మహబూబ్ సాహెబ్, గౌతం స్కూల్ ఎదురుగా, నీలిపల్లి రోడ్.,నందలూరు పోస్ట్.

...1 to 3 రెస్పాండెంట్స్

**నోటీసు**

పిటిషనర్, 1 నుండి 3 రెస్పాండెంట్స్ మీద దావా షెడ్యూల్ దాఖలా ఆస్తిని 4 భాగములు చేయడానికి కమీషనర్ నియమించి 4 వాటాలుగా షెడ్యూలు దాఖలా ఆస్తిని విభజించమని ఫైనల్ డిక్రీ పాస్ చేయాలని కోర్టు వారికి పిటీషన్ పెట్టుకున్నారు. కావున రెస్పాండెంట్లకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల 30.08.2023 తేదిన ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో స్వయంగా గానీ , వకీలు ద్వారా గానీ హాజరై మనవి చేసుకోనంతట పరోక్షమున తీర్మానించబడును.

**//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//**
**ఏ.వి.సుబ్రమణ్యం**
**అడ్వకేట్, నందలూరు. సెల్ 9440129650.**

## ప్రతి విద్యార్థిలోనూ సేవాభావం ఉండాలి

**ప్రజాశక్తి-వేంపల్లె**

సేవా భావం అనేది ప్రతి విద్యార్థిలో ఉండాలని జడ్‌పిటిసి రవి కుమార్‌రెడ్డి తెలిపారు. మదర్ థెరిస్సా 113వ జయంతి సందర్భంగా శని వా రం ఎస్సీ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు జెవి వినోద్‌కుమార్ ఛారి బుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దస్తులు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా జడ్‌పిటిసి మదర్ థెరిస్సా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యా ర్థులు ప్రణాళిక బద్ధంగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. విద్యా ర్థులకు జెవి ట్రస్ట్ దుస్తులు పంపిణీ చేయడం సంతోషకరమని చెప్పారు. అనంతరం జెవి వినోద్‌కుమార్ ట్రస్ట్ అందజేసిన దుస్తులను విద్యార్థులకు జడ్‌పిటిసి, ఎంపిపి లక్ష్మీగాయత్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్టు ప్రతి నిధి బాలస్వామి, మాజీ సర్పంచు ప్రసాద రెడ్డి, ఆదినారాయణరెడ్డి, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నాగన్న, సోషల్ వెల్ఫేర్ సహాయ అధికారి రామాంజులు, వసతి గృహం వార్డెన్ మాణిక్యరావు పాల్గొన్నారు.

## భూములను పరిశీలించిన జెసి

**ప్రజాశక్తి-చాపాడు**

మండలంలోని కుచ్చుపాప గ్రామ సర్వే నెంబర్ 2,3,4,5లలో ఏర్పా టుకానున్న చేపల చెరువుల భూములను శని వారం జెసి గణేష్ కుమార్ పరి శీలించారు. అను మతు లు మంజూరుకు రైతుల అభ్యర్థన మేరకు ఆయన విచ్చేశారు. చేపల చెరువులను ఏర్పాటు చేయడం వల్ల పంట కాలువలు ఏవైనా తొలగించబడి ఇతర రైతులకు ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని పరిశీలించారు. చుట్టుపక్కల రైతులతో మాట్లాడారు. అనంతరం రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, పూర్తి నివేదిక అందజేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ సుభాని, సర్వేయర్ సాయిలత, విఆర్ఒలు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గండి క్షేత్రంలో భక్తుల సందడి

**ప్రజాశక్తి - చక్రాయపేట**

జిల్లాలో ప్రసి ద్ధి చెందిన గండి వీరాం జ నేయ స్వామి ఆలయంలో రెండవ శ్రావణ శనివారం సందర్భంగా భక్తుల సందడి నెలకొంది. తెల్లవారు జా మున 5 గంటలకే స్వామికి పలు రకాల అభిషేకాలు నిర్వహించి ప్రధాన అర్చకులు కేసరి స్వామి, రాజాస్వామి పూల అలంకరణ చేశారు. దేవస్థాన అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్ని సౌక ర్యాలు కల్పించారు. భక్త బృందాలు నిర్వహించిన కోలాటాలు ఆకట్టుకున్నాయి. దాతల సహకారంతో అన్నదానం చేపట్టారు. పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అవసరమైన సౌకర్యాలు కల్పించామని దేవస్థానం సహాయ కమిషనర్ అరవలపాటి ముకుందారెడ్డి, చైర్మన్ పినుగోలు రాఘవేంద్ర ప్రసాద్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడిగా రమేష్

**ప్రజాశక్తి-పుల్లంపేట**


నియామక పత్రాన్ని అందుకుంటున్న రమేష్

నియోజకవర్గ పరిధిలోని పుల్లంపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి గా సిగమాల రమేష్ ను నియోజకవర్గ కన్వీనర్ షేక్ అల్లా బకాష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మండలంలోని పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబా టులో ఉండి సహాయ సహకారాలు అందిస్తా మని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి గోసా లదేవి, రాష్ట్ర ఎస్‌సి సెల్ కన్వీనర్ శాంతయ్య, జిల్లా కాం గ్రెస్ పార్టీ సోషల్ మీడియా చైర్మన్ నరేష్, ఉపా ధ్యక్షుడు ఊబై తుల్లా, సమన్వయ కమిటీ సభ్యులు తౌసిఫే, రత్నాకర్ రెడ్డి, తారక, రమేష్, కళావతి, వెంకటేష్, మహమ్మద్ అబీద్ అన్సారి, చంద్రశేఖర్‌రెడ్డి, గీతారెడ్డి, రుక్మిణి రెడ్డి, నాగసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కలిపిస్తున్న ఎఒ నాగమణి

## వర్షాధార పంటలపై అవగాహన

**ప్రజాశక్తి-రామాపురం**

వర్షాధార పంటల సాగుపై మండల వ్యవసాయ అధికారి నాగమణి రైతులకు అవగాహన కల్పించారు. మండలంలోని గోపగుడిపల్లి పంచాయితీ గొల్లపల్లిలో శనివారం రైతు నరసింహరాజు వర్షాధార పంటగా సాగు చేసిన వేరుశనగ 60 రోజుల వయసుతో ఉండగా, వర్షాభావ పరిస్థితుల వలన పంట ఎండటాన్ని గమనించి శాతం యూరి యా ద్రావణాన్ని తయారు చేయించి పిచకారి చేయించినట్లు తెలిపారు. రైతులు ప్రస్తుతం నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల వలన ఎక్కడైనా వేరుశనగ పంట వాడిపోతు వుంటే రైతులు వెంటనే రెండు శాతం యూరియా ద్రావణం తయారుచేసుకొని పంటపై పిచికారి చేసుకుంటే ఆకులను తడిగా వుంచటం ద్వారా వెంటనే పంట వాడి పోకుండా 7 నుంచి 10 రోజుల వరకు పంటను కాపాడుకోవచ్చని సూచించారు. ఈ లోగా వర్షం వస్తే పంట పూర్తిగా నష్ట పోకుండా వుండవచ్చు అన్నారు. రెండు శాతం యూరియా ద్రావణం తయారీ విధానం, 20 గ్రాముల యూరియా ను ఒక లీటర్ నీటిలో కలిపితే వచ్చే ద్రావణం రెండు యూరియా అని రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైతుబరోసా సిబ్బంది బి.శ్రీకాంత్, ఎ.అశోక్, రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో రైతుకు గాయాలు

**ప్రజాశక్తి-ములకలచెరువు**

గాయపడిన రైతు శివశంకర్

రోడ్డు ప్రమాదంలో రైతు తీవ్రంగా గాయపడ్డ సంఘటన శని వారం సాయంత్రం మొలక లచె రువు మండలంలో చోటు చేసు కుంది. పోలీ సులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని దేవల చెరువు పంచాయితీ, మావిళ్ళ వారిపల్లికి చెందిన రైతు శివశంకర్(55) సొంత పనిమీద ద్విచక్ర వాహనంలో ములకల చెరు వుకు బయలు దేరారని చెప్పారు. రైల్వేగేటు వద్దకు వెళ్లగానే ఎదురుగా వస్తున్న ఆటో బైక్‌ను ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారని చెప్పారు. స్థానికులు 108కు సమా చారం అందించడంతో వారు బాధితులు చికిత్స నిమిత్తం మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన

**ప్రజాశక్తి-గాలివీడు**

ఆలయంలో ప్రతిష్టాపన చేసిన ధ్వజస్తంభం

గ్రామంలోని అలకాన్ చెరువు బురుజుపల్లిలో శనివారం సీతారా మచంద్ర స్వామి ఆలయానికి ధ్వజస్తంభ ప్రతిష్టా పన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. డాక్టర్ కాల్వపల్లి జయశం కర్‌రెడ్డి కుటుంబ సభ్యుల సహకారంతో వైస్ ఎంపిపి మిట్టపల్లి యధుభుషణ్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు. 500 మందికి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో కార్య నిర్వాహకులు రఘునాథరెడ్డి, మురళీధర్‌రెడ్డి, రమేష్‌బాబు, ధనుంజయ రెడ్డి, ధర్మారెడ్డి స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి

**ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** ట్రాఫిక్ నిబంధనలు ప్రతి వాహనదారుడు తప్పక పాటించాలని సిఐ యుగంధర్ సూచించారు. ఎస్‌పి కెకెఎన్ అన్బు రాజన్ ఆదేశాల మేరకు శనివారం ప్రొద్దుటూరు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో ట్రాఫిక్ సిఐ యుగంధర్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు, తోపుడు బండ్ల వ్యాపారులకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. యూనిఫామ్ ధరించాలన్నారు. క్రమశిక్షణతో ఆటో నడపాలని సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

# క్రైం కార్నర్

## యువకుడి ఆత్మహత్య

**ప్రజాశక్తి-కలకడ**

అశోక్ (ఫైల్ ఫొటో)

విషపూరిత ద్రావణాన్ని సేవించి యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానిక పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. మండలంలోని బాలయ్యగారిపల్లి పంచాయతీ తూర్పువ డ్డేపల్లికు చెందిన రేపన సురేంద్ర కుమారుడు రేపన అశోక్(24) ఇంటి వద్దనే ఉంటూ వ్యవసాయ పనులు చేసుకునే వాడని తెలిపారు. ఇటీవల వ్యసనాలకు బానిసై తరచుగా మద్యం సేవించి ఇంటికి వచ్చేవాడని, అప్పుడప్పుడు తల్లిదం డ్రులు మందలిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం మద్యం సేవించి, ఇంటికి రావడంతో తల్లిదండ్రులు మందలించడంతో మనస్తాపానికి గురై పురు గుల మందు తీసుకుని వెళ్లి కలకడ నుంచి వారిపెంట దిన్నెకు వెళ్లే మార్గంలో ఉన్న గుర్రప్పస్వామి గుట్ట పైన ఒక బండపై విషద్రావ ణాన్ని సేవించి పడి ఉండటం స్థానికులు గుర్తించి తల్లిదండ్రులకు సమాచా మిచ్చారని తెలిపారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు అశోక్‌ను స్థానిక బిఎస్ఎ ప్రయివేట్ వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించినట్లు తెలిపారు. అక్కడ నుంచి మెరుగైన చికిత్స కోసం పీలేరుకు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా, పరిస్థితి విషమించడంతో అక్కడి వైద్యులు పరీక్షించే తిరుపతి రుయా వైద్యశాలకు తరలించి వైద్యం చేస్తున్న సమయంలో శుక్రవారం రాత్రి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి తండ్రి సురేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు.

## టెంపో వాహనం బోల్తా

**- పలువురికి గాయాలు**

**ప్రజాశక్తి-కలకడ**

ప్రమాదంలో గాయపడిన లక్ష్మయ్య, వెంకటసుబ్బయ్య, శ్రీనివాసులు

టెంపో వాహనం బోల్తాపడగా పలువురికి గాయాలైన సంఘటన మండ లంలోని స్థానిక ఇందిరమ్మ కాలనీ సమీపంలో చోటుచే సుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. వైఎస్ఆర్ జిల్లా కడప నగరంలోని ఇందిరానగర్‌కు చెందిన ఇరవై మంది రెండు టెంపో వాహనాలలో చిత్తూరుజిల్లా కాణిపాకంలోని వరసిద్ధి వినాయకస్వామి దర్శన కోసం బయలు దేరినట్లు తెలిపారు. మండలంలోని స్థానిక ఇందిరమ్మ కాలనీ వద్ద గల కలకడ-సంబేపల్లి మండలాల సరిహద్దులలో ఒక టెంపో బోల్తా పడినట్లు తెలిపారు. ఈ టెంపుల్ ప్రయాణిస్తున్న ఎనిమిది మంది భక్తులలో కడప జిల్లా ఇందిరానగర్ కు చెందిన లక్ష్మయ్యకు కుడి చేయి విరిగిందని, వెంకటసుబ్బయ్యకు తలకు రక్తదాయమైందని, శ్రీనివాసులు అనే మరో వ్యక్తికి చేతివేళ్ళకు రక్త గాయాలైనట్టు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు 108 సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో కలకడ 108 సిబ్బంది డ్రైవర్ శ్రీనివాసులు, పైలట్ వెంకటరెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన వారిని రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుపేర్కొన్నారు.